అనగనగా ఓ సుబ్బారావు కథ

శుమైతాంగి



అందరి జీవితాలూ కథల్లా జరుగవు, ఏకొందరి కోగాని. ఆ కొందరి లాంటివాడే సుబ్బారావు. చెప్పుకునేవారి కతని జీవితం వో పెద్ద కథేను.

అతను పుట్టింది చదువూ సంధ్యాలేని వో పేద కుటుంబములో, అదీ వో రైతు కుటుంబమేను.

సుబ్బారావు తండ్రి ఇద్దరన్నయ్యలు అక్షరమంటే ఏమిటో తెలియని అజ్ఞానులు. ఒళ్లు పులిసేలా పనులు చేయడమూ, ఒళ్ళు మరచి నిద్ర పోవడమూ ఇదే వారి దిన చర్య, అటువంటి ఇంట తప్పపుట్టాడు సుబ్బారావు.

తల్లి అన్నంపెట్టి "వెళ్ళి గేదెను మేలేయి" అని చెప్పిపంపిస్తే, తిన్నగా బడిలోకెళ్ళి కూర్చునే వాడు సుబ్బారావు. ఎవరిదన్నా విరిగి పోయిన పలక వుంటే అది తీసుకుని టీచరు చేత అక్షరాల్ను రాయించుకుని శ్రద్ధగా వోపిగ్గా దిద్దుకునేవాడు. అలా మొదలయ్యింది అతని చదువు. ఐదుబళ్లూ గుణింతాలు అన్నీ అభ్యసించాక సుబ్బారావుకి పెద్ద చిక్కొచ్చిపడింది. అదేనిటంటే బడిలో టీచ రోజూ చెప్పేవాడు "పుస్తకం కొనుక్కున్నావా లేదా ? ఎందుకని? వెళ్ళి డబ్బులు తీసుకురా తెప్పిస్తాను"అని విరుచుకు పడేవాడు.

ఆ మాటకు సమాధానం చెప్పకుండా వేల చూపులతో బిక్కుబిక్కుమంటూ నిలబడిపోయే వాడు సుబ్బారావు. ఆ టీచరుకి సుబ్బారావు ఇంటి పరిస్థితి ఎలా తెలుస్తుంది.? చదువుకి వాళ్ళ కుటుంబానికి పడదని . . .కోపం పట్టలేక టీచరు ఒక్కటి అంటించేవాడు. "మా నాన్న.. . .మానాన్న . . . . ."అంటూ తర్వాత మాట ఏడుపులోకలిసి పోయి వినిపించేదికాదు. ప్రెశిడెంటుగారబ్బాయి క్రిష్ణకు, సుబ్బారావుకి మంచిస్నేహం. సుబ్బారావు ఏడుస్తుంటే గబుక్కున తన పుస్తకం ఆ అబ్బాయి చేతిలో కుక్కి "ఇది చూపెట్టు మాస్టారికి" అని బోధించేవాడు క్రిష్ణ. అలా రెండు మూడుక్లాసుల వరకూ క్రిష్ణ పుస్తకాలే ఉపయోగించుకున్నాడు సుబ్బారావు.

క్రిష్ణ వాళ్ళ అమ్మమ్మగారి వూరికి వెళ్ళి పోవడంతోనే సుబ్బారావు సంగతి మళ్ళీ మొదటి కొచ్చింది.

"పుస్తకాలు కొనుక్కుంటాను డబ్బులియ్యి నాన్నా"అని తండ్రిని అడుగుతే అతను ఉరిమి చూస్తూ పుత్తకాలా నీసొద్దు, వా పొలం పద, లంక లేద్దువుగాని"అన్నాడు. బిక్కమొహంవేసుకునినిల్చున్న కొడుకుని చూస్తూ కరిగిపోయినతల్లి "ఆడుసదూ కోవాలని ముచ్చటపడుతున్నాడు పోనీ సదుకోనియ రాదా, మునసీబుగారబ్బాయిలా మన సుబ్బడుకూడా ఉద్యోగం చేస్తాడేమో"అంది.

"నువ్వూరుకోయే, సదువంటె మాటలా, పుత్తకాలు, బట్టలు, కలాలు, పెనిసిళ్ళు ఎన్ని కావాలను కున్నావూ? అయ్యన్నీ కొనడానికి మన దగ్గర డబ్బు లేవీ?"ఇదీ ఆ తండ్రి అభిప్రాయం.

సుబ్బారావు హెడ్ మాస్టారితో తన ఇంటి పరిస్థితి చెప్పుకున్నాడు. ఏడుస్తూ.

ఆ మాస్టారిది చాలా మంచి మనసు "నీకెందుకూ నువ్వు చదువుకో పుస్తకాల సంగతి నేను చూసు కుంటాను గాని"అని భరోసా ఇచ్చాడు.

హెడ్ మాస్టారు సహాయంతో సుబ్బారా చదువు ఏడవ తరగతి వరకూ నిరాఘాటంగా సాగి పోయింది. ఏ ఒడిదుడుకులు లేకుండా.

ఆ వూరి స్కూల్లో ఏడవ తరగతి వరకే వుంది. ఇంకా పైకి చదవాలనుకునేవారు సమీపంలో వున్న టవునుకెళ్ళి చదువుకోవాలి.

సుబ్బారావుకైతే ఇంకా చదువుకోవాలని వుంది కాని తండ్రి ఈ సారి సుబ్బారావు చదువుకి ససేమి ఒప్పుకోలేదు. పైగా అతని ఇద్దరన్నయ్యలూ కూడా "ఆడు సదువు ఒంకతో సుఖపడిపోతుంటే మేమేనా అంత చెడిపోయింది"అంటూ సాధింపు మొదలు పెట్టారు. దీనివల్ల కొంత అతని చదువుకి ఫులుస్టాప్ పడిపోయింది.

కాని హెడ్‌మాస్టారు సుబ్బారావుకి ధైర్యాన్ని వ్వడానికో లేక మరెందుకో "స్కూల్లోచేరి చదువుకో లేక పోతే ప్రైవేటుగా చదివి పరీక్షలు పాసు కావచ్చు. నీకు వీలైనప్పుడు నా దగ్గరకొచ్చి చదువు కుంటూవుండు మెట్రిక్ పరీక్షకు కూర్చుందువు గాని" అంటూ వోదార్చాడు. కాని సుబ్బారావు కోరిక అప్పుడూ తీరలేదు. కారణం? హెడ్ మాస్టారిని మరోవూరికి బదిలీ చేసారు. అందువల్ల గత్యంతరం లేక చదువుకి గుడ్‌బై చెప్పాల్సివచ్చింది సుబ్బారావు.

తనతో కలిసి చదువుకున్న గోపీ, రాము, వేణు, సూర్యం వగైరాలు టవునుకెళ్ళి చదువుకొనసాగించు కుంటుంటే సుబ్బారావు మనసు కుమిలిపోయేది అమ్మా నాన్న చదువులేనివాళ్ళు గనకే తనని చదివించలేక పోతున్నారని, తనలోని తృష్ణను తీర్చ లేకపోతున్నారని వాపోయేవాడు.

ఓ రోజు పని మీద టవునుకెళ్ళి వచ్చి సుబ్బారావు తండ్రి "నీకు నౌకరీ కుదిర్చానురా అబ్బీ నువ్వు జాగ్రత్తగా నమ్మకంగా అణకువగా వుంటే జీతం కూడా పెంచుతానన్నాడాయన" అన్నాడు ఉత్సాహంగా

అప్పటికి సుబ్బారావు వయస్సు పన్నెండేళ్ళే 'నాకునౌకరీచూసావా? ఎక్కడా?" అని ఎంతో ఉత్సాహంగా అడిగాడు. భార్య కూడా వచ్చి దగ్గిరనిల్చుంది. భర్త చెప్పబోయే విశేషం వినడానికి.

మనవూరినుంచి వెళ్ళి టవునులో మకాం పెట్టి వ్యాపారం చేసుకుంటున్న వెంకట్రావుగార్కి కాస్త రాయనూ చదవనూ వచ్చిన కుర్రాడు కావాలంట ఇంట్లోనమ్మకంగా పని చేయాలంట, ఎవర్ని పెట్టు కున్నా మోసంచేసి పోతున్నారని ఆయన గోలెడు తుంటే నేనే మన సుబ్బిగాడి గురించి చెప్పాను.ఆయన ఎగిరి గంతేసినంత పని చేస్తూ "ఇంకేం ఈ రోజే వాడిని పంపించు" అంటూ కూర్చున్నాడు."రేపొద్దున పంపిస్తానని చెప్పి చక్కా వచ్చాను" అతను అక్కడ జరిగిందంతా వివరించాడు. "అక్కడ ఏమేమి పనులు చేయాలో, వాడివల్ల అవుతుందా" అని మూలిగింది తల్లి.

అక్కడికి వెళ్ళడానికి సుబ్బారావుకీ ఇష్టం లేదు కాని ఏం చేస్తాడు ? తండ్రి మాటని కాదనే శక్తి లేదు. అందుకే తనకున్న రెండు జతల బట్టలు సంచిలో కుక్కుకుని బైలుదేరాడు సుబ్బారావు. తల్లీ తండ్రి కొడుకేదో పెద్ద ఉద్యోగానికి వెల్తున్నాడు అని మురిసిపోతూ సాగనంపుతుంటే.

ప్రొద్దున్నే లేవడం, పిండిన పాలను హోటళ్ళకు సప్లయి చేయడం, బజారు నుంచి కూరగాయలు తేవడం, అప్పుడప్పుడు ధాన్యం పట్టుకెళ్ళి ఆడించుకు రావడం, బియ్యం, పప్పులవగైరా మర పట్టించుకు రావడం, ఇంట్లో ఎప్పుడన్నా పనిమనిషి రాకపోతే నీళ్ళుపట్టి తొట్టెలునింపడం ఏడ్చే చిన్న పిల్లల్ని ఆడించడంవూ ఇదీ అతని దిన చర్య. ఆ ఇంట్లో చదువుకుంటున్న పిల్లల్ని చూసి అలా తను కూడా చదువుకోనందుకు తెగబాధపడిపోయేవాడు. ఆ పిల్లలు ఖాళీటైములో చదువుకోవడానికి పిల్లల కదల పుస్తకాలు, వారపత్రికలు వగైరాలన్నీ కొంటుంటాడు ఇంటియజమాని. ఆ పుస్తకాలు ఎక్కడబడితే అక్కడ వుండేవి. అవన్నీ ఓ దగ్గిర ఒబ్బిడిగా పేర్చి తనకి వీలైనప్పుడల్లా చదువుకుంటుండేవాడు సుబ్బారావు. అతను చదివే పుస్తకాల్లో ఎన్నో సంగతులు, మంచి మంచి కథలు, కబుర్లు, విశేషాలు వుండేవి. అవన్నీ చదువుంటే తనుకూడా అలా రాయగలడా? రాసి చూస్తే?పత్రికల వారు ప్రచురిస్తారా? ఇలా ఎన్నో ఆలోచన్లు, మరెన్నో సందేహాలు అతని మస్తిష్కాన్ని కుమ్మరి పురుగులా దొలిచేవి. ఉత్సుకతను ఆపుకోలేక తన కొచ్చే ఆలోచన్లను పేర్చి కథలుగా, వ్యాసాలుగా రాసి పత్రికలకు పంపించసాగాడు సుబ్బారావు.

మొట్టమొదటిసారిగా తన కథ పడిన పత్రిక చూసుకుని అమితంగా సంతోషపడ్డాడు. తన సంతోషాన్ని ఎవరికన్నా చెప్పుకుంటేగాని నిలువలేనిపించిందతనికి, కాని ఎవరితో చెప్పుకుంటాడు ? అమ్మానాన్నలకు, అన్నయ్యలకు అక్కచెల్లెళ్లకు ఎవరికీ చదువురాదు, ఇక పుస్తకాల్లోని కథల గురించి వాళ్ళకేం తెలుస్తుంది? తననింకేం ప్రశంసిస్తారు. అక్కడికీ ఉత్సాహం పట్టలేక తన కథ పడిన పత్రిక తీసుకెళ్ళి తల్లికి, చెల్లెళ్ళకుచూపెట్టాడు. వాళ్ళు తెల్లమొహాలేసి "కత రాశావా? ఏంకత మాకు చెప్పు వింటాము" అన్నారు.

"ఇటువంటి వాళ్ళ దగ్గర చెప్పడం నాదే పొరపాటు" అనుకున్న సుబ్బారావు తను రాసే కథల గురించి ఇంకెప్పుడూ చెప్పలేదు వాళ్ళ దగ్గర.

ఓ రోజు మధ్యాహ్నం. అతను శనగపిండి తీసుకు రావడానికి బజారుకి వెళ్ళబోతుంటే గుమ్మంలో ఎదురొచ్చిన పోస్టుమాన్ "ఈ ఇంట్లో సుబ్బారావు పేరుగల వాళ్ళున్నారా?' అంటూ అడిగాడు.

"నా పేరే సుబ్బారావు, దేనికి?" అని ఎదురు ప్రశ్న వేసాడు సుబ్బారావు.

"నీకు పత్రికవాళ్ళు డబ్బు పంపించారోయ్. ఇక్కడ సంతకం చేయి" అంటూ అతను మనియార్డర్ ఫారమ్ మీద సంతకం పెట్టించుకుని డబ్బు యిచ్చి వెళ్ళిపోయాడు. సుబ్బారావు ఆశ్చర్యాన్నుంచి తేరుకోక ముందే.

"నీకు డబ్బొచ్చిందా? ఎక్కడ నుంచీ? నువ్వు కథలు కూడా వ్రాస్తావన్నమాట" ఇలా నలుగురూ అడుగుతుంటే తననే కదా నలుగురూ ప్రశంసిస్తున్నారు అనే భావంతో సుబ్బారావు ఉక్కిరి బిక్కిరి అయిపోయాడు ఆనందం పట్టలేక.

యజమానురాలైతే నిర్లక్ష్యంగా చూస్తూ "నీకేం వచ్చని, నువ్వేం చదివావని రాస్తున్నావు? బహుశా వాళ్ళకి ఎవరూ పంపించడంలేదేమొ అందుకే నీ కథలు వేసుకుంటూన్నారు" అని హేళన చేస్తుంటే సుబ్బారావు చాలా సిగ్గుపడ్డాడు. చదువుకి కథలకు సంబంధం ఏవిటి?" అని ప్రశ్నించుకున్నాడు తనని తను. 'నేను ఏం చదువుకున్నానని?నాకేం అనుభవం వుందని కథలు వ్రాయడానికి సిద్ధపడ్డాను' అని లోలోపల చాలా మానసిక వేదనను అనుభవించాడు. కాని కొందరైతే అతన్ని ఆకాశానికి ఎత్తేసారు. 'వయసు చిన్నదే అయినా చాలా బాగా వ్రాసావోయ్, ఇంకా కృషి చేస్తే మరింత మంచి కథలు వ్రాయగలవుసుమా' అని ప్రోత్సాహం కూడా ఇచ్చారు.

సిటీలో ఉండి చదువుకుంటున్న యజమాని గారబ్బాయి వచ్చాడు సెలవులకి. అతని పేరు వెంకటపతి. మనిషిచూట్టానికి చాలా అందంగా వుంటాడు. పైగా సరదాగా వుంటాడు. అందుకనే సుబ్బారావుని మొదటి చూపులోనే ఆకర్షించుకున్నాడు.

అతను సిటీలో జరిగే వింతలు, విశేషాలు కథల్లా వర్ణించి చెప్తుంటే గంటల తరబడి వింటూ ఆనందించేవాడు సుబ్బారావు.

ఓ రోజు వెంకటపతి అడిగాడు "ఎంతవరకు చదువుకున్నావూ?" అని. మొదట చెప్పడానికి బిడియపడ్డాడు సుబ్బారావు. అతను పదే పదే అడుగుతుంటే ఇక తప్పని సరియై చెప్పాడు. తను సెవంత్ క్లాస్ వరకూ చదువుకున్నట్లు. "చ అంతేనా? పై కెందుకు చదువుకోలేదూ? మీ వాళ్ళు చదివించ లేదా? ఆ సంగతి తెలుస్తూనే వుందిగాని. రోజూ రాత్రిపూట నీకు చదువు చెప్తాను నా దగ్గరే పడుకో" అని ఆర్డరిచ్చాడు అతను.

అంతకన్నా భాగ్యమా అనుకున్న సుబ్బారావు తన మకాంని వెంకటపతి గదిలోకి మార్చుకున్నాడు.

నాలుగైదు రోజుల వరకూ శ్రద్ధగానే చెప్పాడు చదువు. అక్కడ నుంచి చెప్పేచదువు తక్కువ, కబుర్లు ఎక్కువాఅయ్యాయి. పగలంతా గొడ్డులావడినిద్రపోయే వెంకటపతిఅర్ధరాత్రివరకూ మేలుకునేవుండేవాడు. తను మెలకువగా ఉన్నంత సేపు సుబ్బారావుని నిద్రపోనిచ్చేవాడు కాదు.

పగలంతా రెస్టులేకుండా ఆ పని, ఈ పని చేసినా రాత్రి తొమ్మిది దాటితే హాయిగా నిద్ర పోయేవాడు సుబ్బారావు. కాని ఇప్పుడు కంటినిండా నిద్రకే మొహంవాచిపోయాడు. నాకు చదువక్కర్లేదు మహాప్రభో అని దణ్ణంపెట్టి తప్పుకోవాలని వుంది కాని యాజమాని తర్వాత యజమానిఅంతటివాడికి ఎలా చెప్పగలడూ? అందుకే అతనెప్పుడు వెళ్ళిపోతాడా అని ఎదురు చూడసాగాడు.

ఓ రోజు రాత్రి వెంకటపతి సుబ్బారావుతో "నీకు ఒక పని అప్పజెప్తాను అది దిగ్విజయంగా చేసుకు రాగలవా?" అని అడిగాడు.

"ఓ ఎందుకు చేయనూ?" ఉషారుగా నవ్వేడు

"త్వరలోనే భారతదేశం రాష్ట్రపతి గిరి రిటయిరు అవుతారు. ఆయన భారీ మనిషి, ఒకప్పుడు ఉన్నంత చురుకుగాలేరు. (ఇటీవల భూటాన్‌రాజు) సింహాసనారోహణ వేడుకలకి ఆయన వెళ్లినప్పుడు ఆయన తింపూ యొక్క తాషిసోజాంగ్ మెట్లు ఎలాగ ఎక్కుతారన్న సమస్య ఉద్భవించింది. (ఆయన ఆ మెట్లు ఎక్కి) సింహాసనారోహణ జరిగే గదిలోకి వెళ్లాలి. (శ్రీ గిరిని) పల్లకీ లేక సెడాన్ కుర్చీలో ఎక్కించి నలుగురు బలవంతులయిన భూటానీల చేత మోయించవచ్చుననుకున్నారు.

రిహార్సలు భూటాన్ దేశీయాంగ మంత్రి చేత చేయించవచ్చునని ఆయన అంత సమ్మతంగా లేక పోయినప్పటికీ ఒప్పించారు. నగంలో పల్లకీ చలించింది. దేశీయాంగ మంత్రి వయ్యారంగా కాక (మరోక విధంగా) మెట్లు మీద పడ్డారు. ఆయన (ఈ సంఘటన ఫలితంగా) సంతోషించలేదు.

"ఫార్ ఈస్టర్న్ ఎకనామిక్‌రెవ్యూ" పత్రిక నుంచి ఆగ్నయుసర్ పత్రిక ఉదాహరణ.

సుబ్బారావు. అతను ఆలోచన ఇంతరాత్రి పూట ఏ సిగరెట్లో తెమ్మంటాడు ఆ మాత్రం తేలేనా'అనే ధీమాతో.

"అంత కష్టమైన పని కాదనుకో ఈ కాగితం మడత ఎదురింటి మేడలోని అమ్మాయికి నైపుణ్యంగా అందించి రావాలి తెలిసిందా? ఇది గాని సాధించుకొచ్చావా నీకు మాంచి పెన్నుకొనిపెట్తాను తెలుసా''అన్నాడు వెంకటపతి లంచం ఆశ చూపిస్తూ,

మంచిపెన్ను అనగానే ఆశ కలిగింది సుబ్బారావుకి. కాగితం మడతేగా యివ్వడం....దీనిలో ఏం తప్పుంది. అనుకున్న సుబ్బారావు వెంకటపతిఅందించిన కాగితం మడత తీసుకుని వెనకాల్నుంచి వెంకటపతి జాగ్రత్త అంటున్నా వినిపించుకోకుండా ఎదిరింటి మేడలోకి పరుగెత్తాడు.

ఆ మేడలోవారికి వో బుల్లికుక్కవుంది. అది చూపులకి చిన్నదిగా కనిపించినా దాని నోరు మాత్రం చాలాదూరం వెళ్తుంది. వినిపిస్తుంది. కుక్కన్నా దాని అరుపన్నా సుబ్బారావుకు చచ్చేంతభయం. అతను పిల్లిలా నడుస్తూ లోపలికి వెల్తుంటే కుక్క "భవు" అంది. అంతే సుబ్బారావు ఎటూచూడకుండా పరుగెత్తాడు. కంగారులో వీధిలోకిపోబోయి పెరట్లోకి పరుగెత్తాడు. ఎవరో "దొంగ, దొంగ" అని అరుస్తూ వచ్చి సుబ్బారావుని వాటేసుకున్నాడు ఎటూ వదలకుండా.

అనగనగా వో సుబ్బారావుకథ

ఇంట్లో జనం అతనిచూట్టూ చేరారు. తలో దెబ్బ, తలో మొట్టికాయ వేసారు. "నేను దొంగను కాను బాబోయ్, వెంకట్రావు గారింట్లో మనిషిని" అని అరిచి చెప్తున్నా ఎవరూ వినిపించుకోలేదు.

"దొరికాడు కాబట్టి దొంగను కాదంటున్నాడు. ఎవరూ చూడకపోతే ఏదో ఒకటి ఎత్తుకుపోను''అని రకరకాల మాటలు గుంపులోంచి వినిపిస్తున్నాయి. 'నే నెవరో మీ అమ్మాయి నడగండి' అనాలనుకున్నాడు సుబ్బారావు. కాని ఆ మాటవల్ల ఎంతనర్థం జరుగుతుందో ఆ మాత్రం తెలియనివాడుకాదు. అందుకే అన్ని దెబ్బలూ భరించి సిగ్గుతో ప్రాణం చచ్చి ఇవతలి పడ్డాడు.

ఇంట్లోకొస్తే "ఆ మేడ మీదకెందుకెళ్ళావు? నీకూ వాళ్ళకూ సంబంధం ఏమిటీ? వాళ్ళపనివాళ్ళతో లాలూచీఅయ్యి ఇంట్లోని ఎత్తుకెళ్ళి అందిస్తున్నావా?''అంటూ విరుచుకు పడ్డారు యజమాని, యజమానురాలూను. వాళ్ళకీ వాళ్ళకీ ఎప్పటినుంచో బద్ధవైరమని సుబ్బారావుకి తెలీదు పాపం. అందుకే అటూయిటూకూడా చెంపకాయలు చెప్పుదెబ్బలు కూడా తిన్నాడు సుబ్బారావు. ఈ అల్లరికంతా మూలకారకుడైన వెంకటపతి మాత్రం తనకేమీ పట్టనట్లే "ఈ రోజుల్లో పనివాళ్ళను నమ్మకూడదు" అని అంటుంటె సుబ్బారావుకి కోపం, దుఃఖం, ఉక్రోషం కలిగాయి, ఒక్కసారిగా. కాని పేదవాని కోపం పెదవికి చేటనే ఇంగిత జ్ఞానంతో తన కోపాన్ని అతికష్టంగా దిగమింగాడతను. ఆమర్నాడే ఆ ఇల్లు వదిలేసి తన వూరికి బైలుదేరాడు.

కొన్నాళ్ళు తినీ తిరగడంలా సాగాయి రోజులు సుబ్బారావుకి.

"ఆడు గాడిదలా తిరుగుతుంటే మేం కష్టపడి సంపాదించి పోయాలా?ఆడినీ రమ్మను మాతో పాటు పని చేయడానికి''అంటూ ఎదురు తిరిగారు ఇద్దరన్నయ్యాలూను. పౌరుషానికి, పట్టింపుకి పోయి పొలంపనులకెళ్తే ఒక్క రోజె శరీరకష్టానికి అలసిపోయి పది రోజుల వరకు జ్వరంతోబాధపడ్డాడు సుబ్బారావు. ఆడు అటువంటి పనులకు పనికిరాడు. చదువుకున్న సన్నాసిగందా'అనుకున్నతల్లిదండ్రీను సుబ్బారావుని పొలంపనులకు పంపించడం మానివేసారు.

ఆవూల్లో పోస్టుమాన్ సెలవు పెట్టాడు.రెండు నెలలు, ఆ పనిలో ఎవర్ని పెట్టుకున్నా పని సక్రమంగా సాగిపోతుంది అనుకున్న పోస్టు మాస్టరు ఎవరు దొరుకుతారా అని చూస్తున్న సమయంలో అతనికి సుబ్బారావు గురించి తెలిసింది.

ఖాళీగావుండకుండా ఏపనైతేనేం అనుకున్న సుబ్బారావు ఆ పనికి వెంటనే ఒప్పుకున్నాడు. టపాతీసుకొచ్చి బట్వాడాచేసి, తిరిగి టపాతీసుకెళ్ళడం, మిగతా టైమ్‌లో పోస్టు మాస్టరుగారి భార్య చెప్పినపనులు చేయడమూను.

ఒక రోజు ఒకరి ఉత్తరం మరొకరికిచ్చేసాడు పేర్లు ఒకేలా ఉండటంతోనే, అది తీసుకున్న వాళ్ళు దాన్ని శుభ్రంగా చించి చదివి తనుదికాదనిగ్రహించి మర్నాడు ఆ ఉత్తరాన్ని అతనికిచ్చేస్తూ "ఇది మాదికాదోయ్, మాదే అనుకుని చించేసామనుకో'' అన్నారు.

దాన్ని అసలువాళ్ళకిస్తే కవరు చించివున్నందుకు వాళ్ళకెంతో కోపం వచ్చింది. మరోసారి ఇటువంటి పొరపాటు చేస్తే వూరుకోమన్నట్లు వార్నింగిచ్చారు ఘాటుగా. అనుభవంలేక తను చేసిన పొరపాటుకి చాలసిగ్గు పడ్డాడు సుబ్బారావు.

సుబ్బారావుని ఆప్యాయంగా పలకరించేవాడు ఒకతను. "నాకేమన్నా వచ్చాయా నా పేరు ఫలానా" అని ప్రతిరోజూ అడుగుతుంటే "వస్తే ఇవ్వనా సార్, మీ పేరు మీద ఏమీరానట్లుందే'అనికట్టంతా తిరగేసేవాడు తనకేమీ రాకపోయినా అలా ఎందుకడుగుతున్నాడో ఆ తర్వాత తెలిసింది సుబ్బారావుకి, అతనొక రచయిత అని, పి. యు. సి., రెండుసార్లు తప్పి ఇక చదువు మీద విసుగుపుట్టి సాహిత్య సేవ చేస్తున్నటు అతని రచనలు అడపా దడపా పత్రికా ముఖంగా వెలువడు తున్నట్లు

అప్పుడప్పుడు అతనికేదో పుస్తకాలు, పత్రికల వాళ్ళు అతని రచన స్వీకరించినట్లు తెలుపుతూ

మనిషీ ఒక జంతువే ?

డా. శంకర శ్రీరామారావు.

ఇంటి కాపలా మంట గలిపి
కుక్కలు హక్కులకోసం మొరుగుతున్నాయి ...
చిక్కుల్లో చిక్కుకున్న బక్కవాళ్లని పట్టుకుని
నక్కలు డొక్కలు చీల్చుకు తింటున్నాయి ...
ముసలి మొసళ్లు పూర్వవాసన పోక
కసిగా కరుస్తున్నాయి కనబడ వాళ్ళందర్నీ ...
పదవి పోయిన పెద్దపులి పలకరించేవాళ్లు లేక
పరాయి జిల్లా కలెక్టరులా తిరుగుతోంది ...
తోచీ తోచని తోడేలు పూచీ పేచీ లేని సంస్థ కెగ్రబాకి
అక్కడ దొరికిన మేకల్ని అహింసగా తింటోంది ...
కొబ్బరికాయ దొరికిన కోతి కొందర్ని పోగుచేసి
బ్యాండు మేళంతో ఊరేగుతోంది ...
గాదెకింద తెగతిని బలిసిన పందికొక్కు
పొదుపు ఉద్యమాన్ని గురించి ఉపన్యసిస్తోంది ...
దొంగ తిళ్లు తిని దొరికిపోయిన కాకి
కావు కావు మని అందరికాళ్ళు పట్టుకుంటోంది ...
మనిషి కూడా ఒక జంతువే అన్న సత్యాన్ని
మనకు రుజువు చేస్తున్నాయి ఈ సంఘటనలు ...

చిన్న పిల్లలకుండే, ఉపాయాలు ఊహలు పెద్దవాళ్లకుకూడా తెలియవు. మా పాపపేరు 'ఆశా'. 'ఆశాకు' రెండోఏడు. యింకా మాటలురావు. ఏదన్నా చెప్పాలంటే చేతులు కళ్లూ తిప్పుతూ, సైగలు చేస్తుంది. ఒక రోజు పాప అన్నము తింటున్నదల్లా పీటమీదనుంచి లేచిపోయి, పీట చూపించి ఏమిటో చెప్పడము మొదలు పెట్టినది. పీట తీసివేసినాము. అది కాదన్నది తడిఉన్నదని తుడిచి కూర్చో మన్నాము. కాదన్నది. ఎన్ని విధాల చెప్పినా కూర్చోదు, అన్నము తినదు. ఆఖరుకు, కోపముగా కేకలువేసి బూచికి అప్పచెప్తామని బెదిరించాము అప్పుడు పాప బిక్క ముఖముతో రెండు నిమిషాలు

ఏదో ఆలోచించే దానిలాగ పోజుపెట్టి, గబగబావచ్చి పీట చూపించి, తను వెల్లకితలా పడుకున్నది. వెంటనే దాని చేష్టలు అర్ధముకాలేదు, కాని ఆలోచించి పోనీ ఇల్లాచేసి చూద్దామని, పీటను తిరగవేసినాము. అంతే అమాంతము లేచి నవ్వుకుంటూ వచ్చి పీటమీద కూర్చుని భోజనము చేసినది. పీట ఎత్తుగాఉండి కంచం అందక అన్నము తినలేకపోయినది. పీట తిరగ వెయ్యమని చెప్పడానికి, మాటలు రావు. చిన్నారి చిలిపిచేష్టలతో మాకు అర్ధమయ్యేలాగ చెప్పినదన్నమాట !

—అద్దంకి కామేశ్వరమ్మ.
(రాజమండ్రి)

పంపించేకార్డులా వస్తుండేవికూడా, దానికి తోడు వాళ్ళకి అంటే పత్రికల వాళ్ళకు నచ్చని రచనలు తిరుగు టపాలో రావడం కూడా జరుగుతుండేవి. అటువంటి కవర్లు వచ్చినప్పుడు మాత్రం అతని మొహం వాడిపోయేది. ఆ కవర్లను అతనికివ్వడానికి సుబ్బారావూ బాధపడేవాడు. 'వేయకపోతేమానే తిరిగి పంపడం దేనికో, ఆ రచయిత మనసు నొప్పించడానికి కాకపోతే?'అని అనుకునేవాడు మనసులో.

ఇంకో మామ్మగారు పరిచయమయ్యారు. సుబ్బారావుకి. ఆవిడ సుబ్బారావుని చూస్తూ "నాకేమైనా కారుడొచ్చిందానాయనా"అని అడిగేది. అందుకు సుబ్బారావు తటపటాయిస్తూ "లేదు మామ్మగారూ ఈ రోజు రాలేదు మీకు"అని చెప్పేవాడు. అంతే ఇంతెత్తున లేచేదామె "ఎందుకు రాస్తాడూ?అది 'అదే ఆ కోడలు దయ్యం రాయనిస్తేకదూ?మగపిల్లవాడు స్వార్ధపరుడోయ్, అందుకే అంటారు అడ్డాలనాడు బిడ్డలుగాని గెడ్డాలొచ్చాక బిడ్డలా.అహ కాదు, ఇంతకీ మన బంగారం మంచిదైతే కంసాలిననుకోవడం దేనికి"అనేది కోపాన్నికసిని మాటల్లో చూపిస్తూ, ఎప్పుడన్నా ఉత్తరంగాని డబ్బుగాని వస్తే ఆ రోజు చూడాలి ఆ ముసలమ్మ మొహం, మతాబులా వెలిగిపోయేది. "ఏదో అను కుంటామనుగాని మమకారాలు ఎక్కడికి పోతాయి నాయినా, మా కోడలుని మెచ్చుకోవడం గాదుగాని చాలా మంచిపిల్ల,అణకువా ఆప్యాయతా అన్నీవున్నాయి నాయినా"అని పొగిడేది కొడుకునీ కోడల్నీను. ఆ ఉత్తరాలకు జవాబులుతనే రాసి పెడుతుండేవాడు.

పోస్టు మాన్‌గా అయిదారు నెలలు చేసాడు. అసలు మనిషి రాగానే అతని పని మొదటకొచ్చింది. ఆ పనిలో వుండగా అయిన పరిచయంవల్ల రచయిత దగ్గరకు అడపా దడపా వెళ్ళి ఇంగ్లీషు చెప్పించు కుంటూవుండేవాడు.

రోజులు గడుస్తున్నాయి. సుబ్బారావు అన్నలిద్దరకూ పెళ్ళిళ్ళయ్యాయి. అత్తా కోడళ్ళకు పడక పొయ్యిలు కూడా వేరైపోయాయి. ఇద్దరు చెల్లెళ్లకు పెళ్ళయింది. అత్తారిళ్ళకు వెళ్ళిపోయారుకూడా. సుబ్బారావు మిల్లులో పద్దులు రాసేపనికి కుదిరాడు. జీతం బాగానే ముడుతున్నది. అంతకుముందు ఆకుటుంబాన్ని చిన్న చూపుచూసే బంధువులందరూ ఇప్పుడు చేరువకు రాసాగారు. "సుబ్బారావుకి మా పిల్లనిస్తాము. ఇంతకట్నం ఇచ్చి మా పిల్లనిచ్చిచేస్తాము" అనే కబుర్లు రాయబారాలు ఎక్కువయ్యాయి. సుబ్బారావుకి తెలుసు వాళ్ళందరికీ తన కుటుంబం మీద మక్కువ కాదని అది తన సంపాదన ద్వారా ఏర్పడిన మక్కువని. అందుకే తల్లిదండ్రి "ఏమంటావురా"అని అడిగినప్పుడు 'నేనిప్పుడే పెళ్ళిచేసుకోనమ్మా'అని చెప్పడం.

సుభద్ర గరల్స్ హైస్కూల్లో టీచరుగా పనిచేస్తున్నది. ఆమెకు 'నా'అనే బంధువులెవరూ లేరు. చిన్నప్పుడే తల్లిని తండ్రిని పోగొట్టుకుని అనాథగా మిగిలి పోయిన ఆ అమ్మాయిని దయాగుణంగల వో దూరపు బంధువు చేరదీసి కొన్నాళ్ళు పెంచి తన అవసానకాలం దగ్గరకు రావడం గ్రహించి ఆ అమ్మాయిని ఒక అనాథ ఆశ్రమంలో చేర్పించాడు. తిండి, బట్టా, చదువూ అక్కడే గడిచిపోయాయి. టీచరు ట్రైనింగు పూర్తవడంతోనే ఆ స్కూల్లో టీచరుగా వేసారామెను.

ఎవరూలేని ఆడది అందరికీ లోకువేను. ఆమెను లొంగదీసుకోవాలని చాలా మంది ప్రయత్నించారు ప్రయత్నిస్తున్నారుకూడా కాని అంత తేలిగ్గాలొంగి వస్తుందా ఆమె ?

సుభద్రకు, సుబ్బారావుకి పరిచయమయ్యింది. ఎలా అయ్యిందంటే. వో రోజు రాత్రి సినిమాకు వెళ్ళి వస్తున్నది సుభద్ర ఒంటరిగానే. అనాథాశ్రమంలో పెరిగినందున ఆమె చాలా పొదుపుగా వాడు కుంటుంది డబ్బుని. ఎంతదూరమైనా సరేనోపిగ్గా నడుస్తుంది. అర్ధరూపాయి యిచ్చి రిక్షాఎక్కేకన్నా ఆ అర్ధరూపాయితో, మరో ఖర్చు గడుపుకోవచ్చుగదా అన్నదే ఆమె ఆలోచన. ఆ రోజు కూడా నడిచి వస్తున్నది తన గదికి. ఆమె సినిమాకు రావడం, తిరిగి ఒంటరిగా వెళ్ళడం ఇద్దరు వ్యక్తులు గమనిస్తూనే వున్నారు. వాళ్లిద్దరూ ఆమెకు కాస్త దూరంగా వెకిలి మాటలు మాట్లాడుతూ, వెకిలిగా నవ్వుతూ వెంబడించసాగారు. తలవంచుకుని చకచకా నడుస్తున్న సుభద్ర వాళ్ళని, వాళ్ళమాటలను గమనించలేదు.

వాళ్ళిద్దరి ఉద్దేశ్యమూ నిర్మానుష్యంగావున్న చోట ఆమెను బలాత్కారంచేయాలని, లొంక్కపోవాలనీను. ఆ సమయం కోసమే చూస్తూ వెంబడిస్తున్నారు వాళ్ళు. అక్కడ లైట్లు లేవు చీకటిగా నిర్మానుష్యంగా వున్నది. దుండగుల ఆలోచన పారింది. తలవంచుకుని నడుస్తున్న సుభద్రని అమాంతంగా పట్టుకున్నారిద్దరూను. కెవ్వున అరిచింది సుభద్ర. కాస్సేపు పెనుగులాడింది వాళ్లతో. తను ఆడది, అబల. అందులో ఒంటరిది. వాళ్ళు ఇద్దరూ బలిష్టంగా వున్నారు, పైగా రవుడీల్లా వున్నారు. వాళ్ళతో ఎంతసేపు పెనుగులాడి తనని తను రక్షించుకోగలదు?ఆ రోజుతో తన జీవితం సరి అనుకుందామె. కాని భగవంతుడు ఆపదలో చిక్కుకున్నవారిని ఏదో ఒక రూపంగా వచ్చి రక్షిస్తూనే వుంటాడు. ఆ భగవంతుడే సుబ్బారావు రూపంలో వచ్చి ఆ రోజు తనని రక్షించాడని సుభద్ర నమ్మకం అందుకే అతని మీద ఎనలేని విశ్వాసం ఆమెకు.

ఆ రోజు అదే టైములో సుబ్బారావు వూరి నుండి వస్తున్నాడు. బండి చాలా లేటు. అందుకే అంత ఆలస్యంగా వస్తున్నాడింటికి. అతనికి ఇద్దరు మొగవాళ్ల మధ్య ఒక అమ్మాయి పెనుగులాడుతూ కనిపించింది. జరుగుతున్న అన్యాయం గ్రహించాడు. తను ఒక్కడూ, వాళ్లిద్దరూను వాళ్లబారి నుండి

ఆమును తప్పించగలడా తను, అతనికి వో ఐడియా వచ్చింది.

"ఒరే పుల్లయ్యా, లంకయ్యా, రంగయ్యా రండర్రా" అని అరుస్తూ వాళ్ళ దగ్గరకు పరుగెత్తాడు. తనవెనకాల పదిమంది పరుగెత్తుకొస్తున్న భావాన్ని సూచిస్తూ. అంతే. వాళ్ళిద్దరూ పిక్క బలాన్ని చూపిస్తూ పారిపోయారు. మీరు దేవుడిలావచ్చి నన్నుకాపాడారు. ఆయాసంతో రొప్పుతూ అంది సుభద్ర అతనివైపు కృతజ్ఞతగా చూస్తూ.

"నడవండి మీ ఇంటివరకూ వచ్చిదింపుతా" పొగడ్తలంటే సుబ్బారావుకిష్టం వుండదు. అయినా తనేం చేసాడని? తనుగాక ఎవరున్నా ఇలాగే చేస్తారు అంతేగాని తనకు గానట్లు వూరుకోరు గదా ?

"ఆడవారు ఒంటరిగా తిరిగితే ఇటువంటి అనర్థాలే వస్తాయి, కూడా ఎవరినన్నా తీసుకు రాలేకపోయారా ?"

"ఎవరున్నారని తీసుకురానూ ? అనుభవం అయితేనేగదా తెలిసి వచ్చేది, ఇక మీదట జాగ్రత్తగా ఉంటాను" అంది సుభద్ర ఆమె పెదవులింకా వణుకుతూనే ఉన్నాయి. భయముతో మొహం పాలిపోయింది.

ఆమెను సుబ్బారావు ఇంటివరకూ తీసుకొచ్చి దిగబెట్టాడు. అతడు వెళ్ళ నుద్యుక్తుడవుతుంటే "వాళ్ళు మళ్ళీ వస్తారేమో" అందామె భయం భయంగా చూస్తూ.

"ఇళ్ళకొచ్చి అల్లరిపెట్టేంతవరకూ ఎవరూ ప్రయత్నించరులెండి. అయినా మీకు భయమైతే ఇంటికెళ్ళి మా అమ్మను తీసుకొస్తాను"

"నా కోసం అంత శ్రమ వద్దులెండి. ఫర్వా లేదులెండి ఉంటాను. నాకు భయమేమిటి ?" అందామె అతనికి మరోసారి కృతజ్ఞత చెప్పుకొంటూ.

అలా పరిచయమయ్యింది ఇద్దరి మధ్యాను. ఎప్పుడన్నా ఆ వీధిలోకెళ్తే సుభద్రను కలుసుకోందే వెళ్ళేవాడుకాదు సుబ్బారావు.

దార్లో అతను కనిపిస్తే పలకరించందే వూరుకొనేదికాదు సుభద్ర. ఇద్దరి గురించి రకరకాల వదంతులు బయలుదేరాయి.

"ఎవత్తో పంతులమ్మను చేరదీసి పెళ్ళివద్దని నాటకమాడుతున్నావా ?" అని తండ్రి ఎగిరి పడ్డాడు. తండ్రి అపోహకు బాధ కలిగినా సమాధానం చెప్పలేక, చెప్పినా వాళ్ళు నమ్మరని మెదలకుండా వూరుకొనేవాడు సుబ్బారావు. అలా వూరుకున్నా గొడవగా ఉండేది ఇంట్లో. 'తను చేసిన పని తప్పు గనుకే అలా వూరుకున్నాడు సమాధానం చెప్పకుండా' అని తండ్రి అభిప్రాయం. ఒకసారి సుబ్బారావు వెళ్ళేసరికి సుభద్ర ఏడుస్తూ "నేనీ వూళ్ళో ఉండలేను చూడండి ఈ ఉత్తరాలు" అంటూ ఇన్ని ఉత్తరాలను తెచ్చి అతని ముందు పారేసింది. ఒక్కొక్క ఉత్తరం చదువుతూంటే అతనికి సిగ్గుతో ప్రాణం పోయినట్లు అనిపించసాగింది. ఉత్తరాలనిండా అసభ్యత అశ్లీలత చోటు చేసుకుని చదవడానికి ఏవగింపు కలిగిస్తున్నవి. ఒంటరి ఆడది బ్రతకడం చూసి సహించలేని దవుర్భాగ్యులు రాసిన ఉత్తరాలవి. ఒక ఆడది మరో మగాడితో స్నేహం చేస్తే చూసి ఈర్ష్యపడే మగవారు రాసిన ఉత్తరాలవి.

అనగనగా వో సుబ్బారావుకథ

"ఎవరో రాసిన రాతలకు జడిసి పారిపోతారా ఇక్కడనుంచి ? ఇంకో చోట మాత్రం ఇటువంటి పరిస్థితి రాదని ఎలా చెప్పగలరు ? అందుకే నిదానంగా ఆలోచించి పరిష్కారం చేసుకోవాలిగాని".

"పరిష్కారమా ! అదెలా సాధ్యం ?" సుభద్ర అయోమయంగా చూసింది.

"ఎందుకు సాధ్యంకాదు. ఎవరో ఒకర్ని చూసుకొని పెళ్ళి చేసుకోండి. అప్పుడు ఈ వెధవలందరి నోళ్ళు మూతపడిపోతాయి"

"పెళ్ళా ? పెళ్ళి అదంత తేలిగ్గా ఉందా ?" నవ్వింది సుభద్ర.

"ఏం మీకిష్టంలేదా ?"

"అనాథాశ్రమములో పెరిగిన కన్నెనెవరు పెళ్ళి చేసుకుంటారండీ బాబూ, నాకు కులమా గోత్రమా ఆస్తా ? అంతస్తా ? ఏం ఉందని చేసుకుంటారు

నన్ను. నాలాంటి ఆడది పెళ్ళి చేసుకోకూడదనే ఉద్దేశ్యంతోనే అందరూ నన్నిలా వెంటబడి వేటాడి హింసిస్తున్నారు. అందరి మాటా ఎందుకు. మీరు చేసుకుంటారా నన్ను పెళ్ళి"? అడిగింది సుభద్ర.

అటువంటి ప్రశ్న తననే వేస్తుందని వూహించని సుబ్బారావు తత్తరపడ్డాడు. "నన్నా . . . నన్నా. . ." తడబడుతూ ఆగిపోయి బిత్తరచూపులు చూడసాగాడు.

"చూశారా ? స్నేహంగా ఉన్న మీరే భయపడి పోయారే ఇక మరొకరు భయపడటంలో తప్పేం ఉంది ?"

"అదికాదు నా భావం, నన్ను అపార్థం చేసుకొంటున్నారు మీరు. నిజం చెప్పాల్సివస్తే నాకు కులగోత్రాలతో పనేలేదు. మీరు చదువుకున్నారు. ఉద్యోగం చేస్తున్నారు. నాది వానాకాలం చదువు. ఉద్యోగమా పద్దులు రాసేది. చాలా చిన్న పని..." సుబ్బారావు బిడియపడుతున్నట్లు చప్పున మొహం తిప్పేసుకున్నాడు.

"వో అదా మీ సందేహం ? నాకు కావాల్సింది చదువూ ఉద్యోగమూ కాదు, కోరేది కులమూ, ధనమూకాదు, ఉత్తమ సంస్కారిని, అతనెంత పేదవాడైనాసరే, చదువు లేకపోయినాసరే భార్యని భార్యగా ప్రేమించేవాడిని, వ్యక్తిగా గౌరవించే వాడినే నా మనసు కోరుతున్నది. అటువంటి ఉత్తమ గుణాలన్నీ మీలో ఉన్నాయి. అందుకే మీరు నాకు నచ్చారు కాని, మన పెళ్ళికి మీ వాళ్ళు అంగీకరించవద్దూ" నిట్టూర్చింది సుభద్ర.

"వాళ్ళని ఒప్పించే భారం నాది వో వేళ అంగీకరించకపోయినా మన పెళ్ళి ఆగదు" దృఢంగా పలికాడు సుబ్బారావు. అతనికి సుభద్రమీద సానుభూతి ఉంది. అనురాగముంది. ఎలాగైనా ఆమెకు అండదండలుగా నిలబడాలనే కాంక్ష ఉంది. అన్నాళ్ళా ఆ భావాన్ని పైకి వ్యక్తం చేయకపోవడానికి కారణం ? సుభద్రకు తనమీద ఎటువంటి భావముందో ? అది తెలుసుకోకుండా తను ముందు బయటపడకూడదని ఇన్నాళ్ళూ వూరుకున్నాడు. "ఎప్పుడయితే సుభద్ర నన్ను చేసుకుంటారా ?"అని అడిగిందో అప్పుడే అతని అనుమానం తీరిపోయింది ధైర్యంగా తన ఉద్దేశ్యాన్ని బైటపెట్టాడు.

సుబ్బారావు తన పెళ్ళిమాట చెప్పినప్పుడు తండ్రి మండిపడ్డాడు. "కులంలేనిదాన్ని, దిక్కులేనిదాన్ని పెళ్ళి చేసుకుంటానని అనడానికి నీ నోరెలా వచ్చింది ? కూటికి పేదదయినంత మాత్రాన కులానికి కూడా పేదే అనుకున్నావా అలా జరగడానికి వీల్లేదు. జరిగిన్నాడు నీవు నా కొడుకు కాదనుకుంటాను" అన్నాడతను కోపావేశంతో వూగిపోతూ.

ఎప్పుడు నీవు నా ఉన్నతిని కోరుకున్నావు ? ఇప్పుడూ అంతే అనుకున్న సుబ్బారావు కట్టుబట్టలతో ఆ ఇంట్లోంచి ఇవతలకొచ్చేసాడు. ఆ మర్నాడే సుభద్రను దైవసాన్నిధ్యంలో భార్యగా స్వీకరించాడు.

పగలు ఎవరి డ్యూటీ వాళ్ళు నిర్వర్తించే వాళ్ళు. రాత్రిపూట సుభద్ర గురువు, సుబ్బారావు శిష్యుడూను. ఆర్నెళ్ళు తిరక్కుండానే భర్తను మెట్రిక్ పరీక్షలో కూర్చోబెట్టింది సుభద్ర. తరువాత వరుసగా పి. యు. సి., బి. ఏ. కూడా పార్టులుగా కట్టి పాసైనాడు సుబ్బారావు. అతను బి.ఇడి., ట్రయినింగు పూర్తి చేసుకుని వచ్చిన్నాడు, సుభద్ర పొందిన ఆనందం వర్ణనాతీతం. "ఇప్పుడు ఎవరు ఎక్కువ చదివారో ? చెప్పండి చూద్దాం" అందామె పొంగి పొరలే ఆనందంతో. "ఎంతెక్కువ చదివినా నేను మీ శిష్యుడనే మేడమ్"అని సుభద్రను దగ్గరకు లాక్కున్నాడు. "ఇప్పుడిక మనకి అభ్యంతరం లేదుకదూ" అనే భావంతో చూస్తూ.

"చిత్తం మాస్టారూ" అతని గుండెల్లో మొహం దాచుకుంది సుభద్ర ●